వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం







# డి ఈ ఓ ఆఫీస్‌ని ముట్టడించిన ఏబీవీపీ నాయకులు

వాయిస్ టుడే జూన్ 28( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో ఈరోజు రాష్ట్ర శాఖ పిలుపు మేరకు (డి ఈ ఓ.)ఆఫీస్ ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి సిద్దిపేట జిల్లా కన్వీనర్ బీరకాయల వివేక్ వర్ధన్ మాట్లాడుతూ "తెలంగాణ వచ్చి పది ఏళ్లు గడిచిన కాలంలో పార్టీలు మారినాయి గాని విద్యార్థులు బతుకులు మారలేదు. పేద విద్యార్థులకు కార్పొరేట్ బడిలోకి పోలేక గవర్నమెంట్ బడికి వెళ్తే కనీసం ఉండాల్సిన మౌలిక వసతులు కూడా ఉండడం లేదు. పిల్లలు ఉండే బడిలో పందులు కుక్కలు వస్తున్నాయి. తినే ఆహారం కూడా విషంగా మారి ఫుడ్ పాయిజన్ కు గురవుతున్నారు. ప్రభుత్వ బడిలో ఇలా ఉన్నాయని ప్రైవేట్ బడికి వెళ్తే బుక్స్, ఫీజులు ,యూనిఫాం అని విచ్చలవిడిగా అమ్ముతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక నిరుపేదం కుటుంబం విద్యార్థులు ఎలా చదువుతుంటారు. ప్రభుత్వ బడికి వెళితే ఆరోగ్యం పాడైతుంది. ప్రైవేట్ బడికి వెళ్తే ఇష్టమున్నట్టు దోచుకుంటున్నారు. ఇలా ప్రైవేట్ పాఠశాలలో యూనిఫామ్ మరియు బుక్స్ వాళ్లకి ఇష్టం ఉన్న రేట్లకు అమ్ముతున్నారని స్థానిక డీ ఈ ఓ.కి తెలియజేస్తే స్థానిక డీఈవో ఒక చేతితో తాళం వేసినట్టు వేసి ఇంకో చేయితో లంచం తీసుకొని వదిలేస్తున్నారు. స్థానిక డీఈఓ కి నెలకి ఇచ్చే గవర్నమెంట్ జీతం కంటే కార్పొరేట్ విద్యాసంస్థల లంచం ఎక్కువ వస్తుంది ఇలాంటి డీఈవోలు ఇలాంటి గవర్నమెంట్ ఉన్నన్ని రోజులు విద్యార్థులకి న్యాయం జరగద ఇలాగే మీ మీయొక్క నిరంకుశ పాలన కొనసాగిస్తే ఏబీవీపీ రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తాం అని హెచ్చరిస్తున్నాం .గత ప్రభుత్వం లో ఇలాగే సోమరిబోతు పాలన కొనసాగిస్తే కథనబేరి అనే కార్యక్రమం టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టింది. ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా విద్యార్థులకు న్యాయం దొరకకపోతే ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా బొంద పెట్టడానికి ఏబీవీపీ ముందుంటుంది అని తెలియజేయడం జరిగింది.అనంతరం అడిషనల్ డిఈఓ వెంకటరెడ్డి మెమొరాండం ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిత్య,పవన్, నగర కార్యదర్శి పర్శరాం,రాజేష్,రాజు, మహేందర్ , చందు , నవీన్, ఫనిందర్ ,అభినయ్, సంతోష్, భాను ,రాకేష్,సంజయ్,శంకర్,ప్రణయ్ మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# ఆరు నెలలు కావస్తున్నా..ఆ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ మొఖం చూడకపోవడం ఎంతవరకు సమంజసం....?

**అసలు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఉన్నట్లా లేక ఎత్తివేసినట్లా అని అంటున్న ప్రజలు ...?**

**ప్రజా సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యే...?**

**గీ ఎమ్మెల్యే కన్నా గా ఎమ్మెల్యేనే బెస్ట్ అంటున్న ప్రజలు...?**




ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలచే ఎన్నుకోబడ్డ పాలకులు..ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు నియోజకవర్గంలో ఆయా ప్రాంతాలలో క్యాంప్ ఆఫీసులు ఏర్పాటు చేసుకొని 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించాలి కాని..ఎమ్మెల్యేగా ఎన్నికై ఆరు నెలలు కావస్తున్నా..ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడ లో క్యాంప్ ఆఫీసు ఏర్పాటుచేసి ఐదు నెలలు దాటినా..ఆ ఎమ్మెల్యే ఏ ఒక్కనాడు కూడా క్యాంప్ ఆఫీసుకు రాకపోవడం.. ప్రజల ఆర్జీలు తీసుకోకపోవడం.. ప్రజల సమస్యలు పరిష్కరించకపోవడంతో ప్రజలు తీవ్ర ఆవేదన గురవుతున్నారు. సదరు ఎమ్మెల్యే, తన ఇంటి చుట్టూ తిప్పుకుంటూ ప్రజా సమస్యల పక్కకు పెట్టి శాలువాలతో, పూల బోకేలతో మాత్రమే కాలం వెళ్లబుచ్చుతున్నట్లు ఎమ్మెల్యే పై ప్రజల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అరెరే..గీ ఎమ్మెల్యే కన్నా.. గా ఎమ్మెల్యేనే మంచిగా ఉండేవారని... ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు వినేవారని.. కొద్ది మేర సమస్యలు పరిష్కరించే వారని ప్రజలు అంటున్న మాటలు ఇవి. హబ్సిగూడ లో అసలు క్యాంప్ ఆఫీస్ ఉన్నదా..లేక..ఎత్తివేశారా.. అనే సందేహం ప్రజల్లో తీవ్రంగా నెలకొన్నది. ఉప్పల్ నియోజకవర్గం లోని హబ్సిగూడ,ఉప్పల్, చిల్కానగర్,రామంతాపూర్ నాలుగు డివిజన్లు నియోజకవర్గంలో పెద్ద డివిజన్లుగా నెలకొన్నాయి. ఒక్కో డివిజన్లో 50 వేల పైచిలుకు ఓటర్లు ఉన్నాయి. సుమారు రెండు లక్షలపై చిలుకు ఓటర్లు ఉన్నా..ఈ డివిజన్లల్లో కనీసం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు తూతూ మంత్రంగా ఏర్పాటు చేసి, ఎమ్మెల్యేగా ఎన్నికై ఆరు నెలలు కావస్తున్నా స్థానిక ఎమ్మెల్యే ఈ క్యాంప్ ఆఫీసుకు ఒక్కరోజు కూడా రాకపోవడం.. ప్రజా సమస్యలు వినకపోవడంతో.. ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అసలు క్యాంప్ ఆఫీస్ ఉన్నదా లేక ఎత్తివేశారా అనే సందేహం ప్రజల్లో నెలకొన్నది. వస్తే మా ఇంటి వద్ద గల ఆఫీసుకు రండి.. అక్కడ వెయిట్ చేయండి..వస్తే వస్తాం..లేకుంటే లేదు..అన్న మీమాంసలో స్థానిక ఎమ్మెల్యే ఉండడం గమనార్హం. వెయిట్ చేసిన ప్రజలందరికీ కూడా చివరి సమయంలో ఎమ్మెల్యే పి ఏ లు చల్లని కబురు.. సారు రావడం లేదు.. రేపు రమ్మన్నారని వారు చెప్పడంతో ప్రజలు నిరుత్సాహంతో వెనుదిరుగుతున్నారు. హబ్సీగూడ లో ఉన్న క్యాంప్ ఆఫీస్ కు హాజరు కాకుండా కాప్రా సర్కిల్ మరో కొత్త ఆఫీసు ఏర్పాటు చేయడంతో ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజల విమర్శలు వినిపిస్తున్నాయి. సదరు ఎమ్మెల్యే కు సంబంధించిన పీఏలకు కాని..ఎమ్మెల్యేకు కానీ ఫోన్ చేస్తే..సరైన సమాధానం రాదని.. కనీసం ఫోన్ కూడా ఎత్తరని.. ప్రజల ఆరోపణలు వెల్లివెత్తుతున్నాయి. హబ్సిగూడలో గత నెల రోజుల క్రితం క్యాంప్ ఆఫీస్,ఎమ్మెల్యే ఫోటోతో సహా క్యాంఫ్ ఆఫీస్ అని బోర్డు ఉండేది.. ప్రస్తుతం ఆ బోర్డు కూడా లేకుండా దాన్ని ఎత్తివేయడంతో ప్రజలకు ఇక్కడ క్యాంప్ ఆఫీస్ ఉన్నదా..లేదా.. అనే సందేహంతో ప్రజలు సతమతమవుతున్నారు. ఇకనైనా సంబంధిత ఉప్పల్ ఎమ్మెల్యే స్పందించి, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పునః ప్రారంభించి, ప్రజా ఆర్జీలను తీసుకొని,ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఉప్పల్ ప్రజలు కోరుతున్నారు.

## ప్రకృతి వనం పేరును బాపు పేరుగా మార్చాలి



వాయిస్ టుడే న్యూస్, రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రకృతి వనం పేరును స్వర్గీయ కీర్తిశేషులు మాజీ ఎంపీపీ నేవూరి వెంకట్ రెడ్డి బాపు పేరిట మార్చాలని ఎల్లారెడ్డిపేట మండల స్పెషల్ ఆఫీసర్ ఎంపిడిఓ సత్తయ్య కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. అదేవిధంగా వెంకట్ రెడ్డి పాలరాతి విగ్రహాన్ని ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ లోని నెహ్రూ విగ్రహం ఎదురుగా డివైడర్ మధ్యలో ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వాలని వినతిపత్రం లో కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు బాలరాజ్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి, గుర్రపు రాములు, వార్డు సభ్యులు పందిర్ల శ్రీ నివాస్ గౌడ్, బుచ్చి లింగి సంతోష్ గౌడ్, పుల్లయ్య గారి తిరుపతి గౌడ్, కొన్నే పోచయ్య లు వినతిపత్రాన్ని కార్యదర్శి దేవరాజు కు అందజేశారు.

# సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు 10 శాతం లాభాల వాటా చెల్లించాలి

## ఎస్ సి సి డబ్ల్యూ-యు ఐఎఫ్టియు డిమాండ్



రామకృష్ణాపూర్ జూన్ 28 (వాయిస్ టుడే) సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎస్ సి సి డబ్ల్యూ యు –ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో శుక్రవారం రోజు మందమర్రి డివిజన్ లో నీ రామకృష్ణాపూర్ సివిల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. డి. బ్రహ్మానందం. ఎస్ సి సి డబ్ల్యూ యు– ఐ ఎఫ్ టి యు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కోల్ ఇండియా వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు, మంత్రులు కాంట్రాక్ట్ కార్మికులను ప్రత్యేకంగా కలిసినప్పుడు మీడియా ముందు ఈ కార్మికులకు కోల్ ఇండియా వేతనాలు అమలు చేస్తామని హామీలు ఇచ్చారు. ఈ విషయాలపై సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టీ యు ఆధ్వర్యంలో కోల్డ్ బెల్ట్ ఎమ్మెల్యేలకు, మంత్రులకు డిప్యూటీ సీ.ఎం. బట్టి విక్రమార్క కి వినతి పత్రాలు ఇవ్వడమైంది.

కానీ గత ప్రభుత్వం లాగా మాటలకు పరిమితమై మోసం చేసే విధంగా ఈ ప్రభుత్వం కూడా అలా చేయకుండా కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. ఇదేవిధంగా సింగరేణి సంస్థకు వేలకోట్ల లాభాలు వచ్చినప్పటికీ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో వాటా కేటాయించకపోవడం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను దోచుకోవడమే అనేక సంవత్సరాలుగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్( ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నప్పటికీ సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులను పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా 10% వాటాను సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. అన్నారు.

అనంతరం డి వై ఎస్ ఈ (సివిల్) కార్యాలయంలో సివిల్ సూపర్వైజర్ సప్రమాన్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో నడిగుట్ట శంకర్, ముత్యాల వెంకటేష్, గజ్జి మల్లేష్, రామిడి రాజన్న, రంజిత్, సంతోష్, ప్రభాకర్, జక్కుల శ్రీనివాస్, అప్పారావు, నాగరాజ్, నర్సక్క, రాణి, సుజాత, లక్ష్మి, ఉమా, తదితరులు పాల్గొన్నారు.



## నిట్‌లో PMGSY ఇంజనీర్ల ఎగ్జిక్యూటివ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

వాయిస్ టుడే, కాజీపేట: నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) వరంగల్ గ్రామీణ రోడ్ల నిర్మాణం మరియు నిర్వహణకు బాధ్యత వహించే ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన (PMGSY) ఇంజనీర్ల కోసం ఐదు రోజుల ఎగ్జిక్యూటివ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహించింది. ఈ శిక్షణా కార్యక్రమాన్ని భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ (MORD) ఆధ్వర్యంలోని నేషనల్ రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (NRIDA) స్పాన్సర్ చేసింది. దేశవ్యాప్తంగా గ్రామీణ రహదారుల పరిరక్షణ కోసం శాస్త్రీయ మరియు క్రమబద్ధమైన పేవ్‌మెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (PMS) సూత్రాలతో ఇంజనీర్లను సన్నద్ధం చేయడం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం. ఈ సమస్యను పరిష్కరించడానికి ఐదు రోజుల శిక్షణా కార్యక్రమంలో దేశవ్యాప్తంగా సుమారు 45 మంది ఇంజనీర్లుపాల్గొన్నారు. ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, ప్రొఫెసర్ వెంకయ్య చౌదరి, ప్రొఫెసర్ ఎస్. శంకర్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ శిక్షణ సందర్భంగా ఇంజనీర్లకు అవగాహన కల్పించేందుకు పేవ్‌మెంట్ నిర్వహణ, నిర్వహణ, పునరావాసం, పీఎంఎస్ కాన్సెప్ట్‌లపై కేస్ స్టడీస్‌పై వివిధ అంశాలపై చర్చించారు. శిక్షణలో భాగంగా, ఇంజనీర్లు తెలంగాణలోని గ్రామీణ రహదారులను PMGSY ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ (PIU), పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ విభాగం, తెలంగాణ సహాయంతో సందర్శించి రహదారి పరిస్థితులపై శాస్త్రీయ అంచనాలను తెలుసుకున్నారు. నిట్ వరంగల్ ప్రారంభం నుండి PMGSY పథకంతో అనుబంధం కలిగి ఉంది మరియు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో PMGSY ప్రోగ్రామ్‌ల కోసం స్టేట్ టెక్నికల్ ఏజెన్సీ (STA) మరియు ప్రిన్సిపల్ టెక్నికల్ ఏజెన్సీ (PTA%) పనిచేస్తుంది.

## సౌత్ గ్లాస్ పరిశ్రమలో జరిగిన ప్రమాదం చాలా బాధాకరం

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**బాధితులకు ప్రభుత్వం అండగా ఉండాలి**



వాయిస్ టుడే /షాద్ నగర్ /28జూన్ : ఫరూఖ్ నగర్ మండలం చింతగూడ గ్రామశివారులో గల సౌత్ గ్లాస్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో ఆరుమంది మృతి చెందడం, పలువురు గాయపడడం పట్ల మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపి, సంతాపం ప్రకటించారు. ప్రమాదంలో మరణించిన కుటుంబాలను ఆదుకోవాలని, గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇ కార్యక్రమం లోబూర్గుల గ్రామా బి ఆర్ ఎస్ అధ్యక్షులు లింగారం సంతోష్ కుమార్ గౌడ్, శ్రీను నాయక్ లు పాల్గొన్నారు.

## గ్రామస్తులను మిత్రులను కలుసుకున్న మృత్యుంజయుడు నేవూరి వెంకట్ రెడ్డి

**దేవుని దయతో మీ అందరి ఆదారాబీమానాలతో ప్రాణాలతో క్షేమంగా బయటపడ్డా**



వాయిస్ టుడే న్యూస్, రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి గురువారం మధ్యాహ్నం హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదం నుండి క్షేమంగా ప్రాణాలతో బయటపడిన మృత్యుంజయుడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు శ్రేయాభిలాషులు బంధుమిత్రులు చరవాణి లో వెంకట్ రెడ్డి కి జరిగిన ప్రమాదం గురించి అడిగి తెలుసుకుంటుడంతో తానే స్వయంగా ఎల్లారెడ్డిపేట కు శుక్రవారం ఉదయం వచ్చి సాయంత్రం వరకు ఉండి గ్రామస్తులను బంధుమిత్రులను కలుసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న వివిధ పార్టీల నాయకులు వచ్చి వెంకట్ రెడ్డి ని రోడ్డు ప్రమాదం గురించి అడిగి తెలుసుకొని కలుసుకొని తమ అభిమతాన్ని చాటుకున్నారు. మీ అందరి ఆదారాభీమానాలతో ఆ భగవంతుని దయవల్ల క్షేమంగా ప్రాణాలతో బయటపడి పునర్జన్మను పొందానని అందరితో ఆప్యాయంగా పలకరించారు. మీరు చేసిన సామాజిక కార్యాక్రామాలే నిన్ను రోడ్డు ప్రమాదం నుండి కాపాడాయని పలువురు వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## నాలుగు దేవస్థానాలకు బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్‌కు వినతి పత్రం



వాయిస్ టుడే న్యూస్, రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ కొముురవెల్లి యాదగిరిగుట్ట స్వర్ణ గిరి దేవాలయం కలుపుకొని వేములవాడ నుండి బస్సు నడపడం గురించి వేములవాడ డిపో మేనేజర్ సి హెచ్ మురళి కృష్ణ కు శుక్రవారం రోజున సిద్దిపేట జిల్లా జర్నలిస్ట్ సంఘం ఉపాధ్యక్షులు తిప్పవరం కనకయ్య దాసరి కనకయ్య మాజీ సర్పంచ్ కొముురవెల్లి అక్కనపెల్లి అశ్విందర్ రెడ్డి పాకనాటి కొండల్ మరియు కొమరవెల్లి గ్రామస్తులు యాదగిరిగుట్ట స్వర్ణగిరి దేవాలయలకు భక్తులు మరియు ప్రజలు వస్తూ ఉంటారు. పోతూ ఉంటారు. కావున భక్తులను మరియు ప్రజలను దృష్టిలో ఉంచుకొని వేములవాడ డిపో నుండి కొముురవెల్లి, రామ్ సాగర్, పెద్దిరాజుపేట, నాగపురి, శభాష్ గూడెం, పాల్వాపూర్, సింగారం, పాముకుంట, రాజపేట, గ్రామం ఎక్స్ రోడ్డు, అనంతపురం, కాల్వపల్లి,పొట్టి మర్రి ఎక్స్ రోడ్డు, చిన్న గౌరాయపల్లి, ముసాయిపేట, సైదాపురం, యాదగిరిగుట్ట, భువనగిరి,స్వర్ణ గిరి, దేవాలయం వరకు నడపవాల్సిందిగా వినతి పత్రం సమర్పించడం జరిగినది.ఇట్టి గ్రామల ప్రజలు స్కూల్ పిల్లలు వ్యాపారస్తులు ప్రజలు, భక్తులు,మరియు బస్సు లేక దేవాలయాలకు పోవుటకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అందుకుగాను నూతన బస్సు ప్రారంభించాల్సిందిగా వేములవాడ డిపో మేనేజర్ మురళి కృష్ణ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. అందుకు మేనేజర్ స్పందించి అధికారులతో రూట్ సర్వే చేయించి తొందరలో బస్సును ప్రారంభించడానికి సాయ శక్తుల కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇందుకు సహకరించిన వేములవాడ పాత్రికేయులకు మీడియా మిత్రులకు మరియు డిపో మేనేజర్ మురళి కృష్ణ కు సిద్దిపేట జిల్లా జర్ణలిస్ట్ సంఘం ఉపాధ్యక్షులు మరియు కొమరవెల్లి గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలిపారు...